తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT

THE LARGEST TELUGU DAILY NEWS PAPER

ఎడిటర్: బక్క రవీందర్ సంపుటి:1 . సంచిక 178 శుక్రవారం , 07-02-2025

Hyderabad · Rangareddy · Mahaboob Nagar · Medak · Karimnagar · Warangal · Khammam · Nalgonda. Adilabad. Nizamabad.

## గురుకులంలో ఉరేసుకొని టెన్త్ విద్యార్థిని ఆత్మహత్య

డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:

గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ జనరల్ గురుకులంలో గురువారం ఉదయం ఈ ఘటన జరిగింది. విద్యార్థులు ప్రార్థన కోసం సిద్ధమవుతున్న సందర్భంలో ఆరాధ్య (15) ఎవరూ లేని ఏడో తరగతి గదిలోకి వెళ్లి ఉరేసుకుంది. విద్యార్థినులు, ఉపాధ్యాయులు.. ఆమెను ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. బాలిక నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలోని చొక్కన్నపల్లికి చెందిన కొమ్ము రమేశ్-రజిత దంపతుల కూతురు.. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.



## సచివాలయంలో నకిలీ ఉద్యోగుల హల్చల్

తెలంగాణ సచివాలయంలో నకిలీ ఉద్యోగుల హల్చల్ కలకలం రేపుతోంది. ప్రతిరోజూ ఎవరో ఒకరు నకిలీ ఉద్యోగిగా సెక్రటేరియట్లోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తుండటం ఆందోళనకు గురిచేస్తోంది. తాజాగా మరో నకిలీ తహసీల్దార్ను సెక్రటేరియట్ సెక్యూరిటీ సిబ్బంది పట్టుకున్నారు. కోమ్పల్లి ప్రాంతానికి చెందిన అంజయ్య అనే వ్యక్తి తాను తహసీల్దార్గా పని చేస్తున్నట్లు పేర్కొంటూ నకిలీ ఐడీతో సచివాలయంలోకి ప్రవేశించాడు. తహసీల్దార్ స్టిక్కర్తో వాహనంలో వచ్చిన అతడిపై అనుమానం వచ్చి సెక్యూరిటీ సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. ఆపై సైఫాబాద్ పోలీసులకు అప్పగించిన అనంతరం విచారణలో ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూశాయి.






## ఖమ్మం జిల్లాలో చిరుతపులి సంచారం కలకలం..

తెలంగాణలో చిరుత పులుల సంచారం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా ఖమ్మం జిల్లా, పెనుబల్లి మండలం, బ్రహ్మళకుంట గ్రామ పరిధిలో చిరుతపులి సంచారం, కలకలం రేపుతోంది. దీంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.



డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:

## వైసీపీలో చేరనున్న సాకే శైలజానాథ్

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీకి గుడ్ బై చెప్పిన అనేక మంది కీలక నేతలు

వైసీపీలో చేరికకు సిద్ధమైన కాంగ్రెస్ కీలక నేత

నేడు జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరనున్న సాకే శైలజానాథ్



డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:

## రాష్ట్ర ప్రజలు ఉప ఎన్నికలు కోరుకుంటున్నారు: కేటీఆర్

ఢిల్లీ పర్యటనలో ఉన్న కేటీఆర్

యూజీసీ నిబంధనలను మార్చడంపై అభ్యంతరాలను ధర్మేంద్ర ప్రధాన్ కు తెలియజేశామని వెల్లడి

రాష్ట్ర ప్రజలు ఉప ఎన్నికలు కోరుకుంటున్నారని వ్యాఖ్య



డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:

## ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం

తెలంగాణలో ప్రారంభమైన ఇంటర్ ఎగ్జామ్స్ హడావుడి

ప్రాక్టికల్ ఎగ్జామ్స్ జరుగుతున్న సెంటర్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు

థియరీ ఎగ్జామ్స్ జరిగే సెంటర్లో కూడా కెమెరాలు ఏర్పాటు చేస్తామన్న ఇంటర్ బోర్డు



డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:

## ప్రధాన వార్తలు

### డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్.. రూ.5లక్షల విలువగల కొకైన్ స్వాధీనం



డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసిన సంఘటన మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఇజ్జత్‌నగర్ అలేఖ్య హోమ్స్‌లో నివాసముంటున్న చంద్రపు ప్రసన్నకుమార్ రెడ్డి ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు.

డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:

### తగ్గేదేలే అంటున్న బంగారం




దేశంలో బంగారం ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. కొండెక్కుతున్న ధరలతో ఊహకు అందనంత వేగంగా సరికొత్త రికార్డులకు చేరుతోంది. అంతర్జాతీయంగా చోటుచేసుకుంటున్న పరిణామాలతోపాటు.. పెళ్లిళ్ల సీజన్ మొదలు కావడంతో బంగారం ధర శర వేగంతో దూసుకుపోతోంది.

తెలుగు రాష్ట్రాల్లో ఇవాళ్టి ధరలు ..

తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణంలో.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.87,400 వేలు ఉండగా.. 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.80 వేలుగా నమోదైంది. వెండి ధర ఐదు రోజుల తరువాత పెరిగింది. ఇవాళ కిలో వెండి రూ. 97,302 వద్ద కొనసాగుతోంది.

డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:


### మేడ్చల్- మల్కాజిగిరి కలెక్టరేట్‌లో బయోమెట్రిక్



మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్ లో ఎట్టకేలకు బయోమెట్రిక్ విధానం అమల్లోకి వచ్చింది. కలెక్టరేట్ కార్యాలయాన్ని తూంకుంట మున్సిపల్ అంతాయపల్లిలో జీప్లస్ టూ అంతస్తులో 86 గదుల్లో ఏర్పాటు చేశారు.

డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:


## ట్రంప్ ప్లాన్ సక్సెస్! - పాలస్తీనియన్లను గాజా నుంచి తరలింపు




డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదన మేరకు పాలస్తీనియన్లను గాజా నుంచి వేరే ప్రాంతాలకు పంపడానికి సన్నాహాలు ప్రారంభించినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. ఈ నేపథ్యంలో ట్రంప్ ప్రతిపాదనకు వ్యతిరేకంగా ఈజిప్ట్ తెరవెనుక దౌత్యపరమైన దాడిని ప్రారంభించినట్టు తెలుస్తోంది.సుమారు 50 ఏళ్ల పాటు ఇజ్రాయెల్‌తో ఉన్న తన శాంతి ఒప్పందం ప్రమాదంలో పడుతుందని హెచ్చరించిందని సమాచారం. పాలస్తీనియన్లను వేరే ప్రాంతాలకు తరలించడం వల్ల మిడిల్ ఈస్ట్ అస్థిరమవుతుందని ఈజిప్ట్ పేర్కొన్నట్టు సంబంధిత అధికారులు వెల్లడించారు. పాలస్తీనియన్ల తరలింపు ప్రతిపాదనను వ్యతిరేకిస్తామని అమెరికా, ఇజ్రాయెల్ సహా పశ్చిమ ఐరోపా మిత్ర దేశాలకు ఈ మేరకు ఓ సందేశాన్ని ఈజిప్ట్ పంపినట్టు తెలిపారు.గాజాలో ఉద్రిక్తతల కారణంగా నిరాశ్రయులుగా మారిన పాలస్తీనీయులకు అరబ్ దేశాలు ఆశ్రయం కల్పించాలని ఇటీవల ట్రంప్ ప్రతిపాదించారు. గురువారం తమ సామాజిక మాధ్యమం ట్రూత్‌లోనూ ఇదే తరహాలో ట్రంప్ పోస్ట్ చేశారు. యుద్ధం తర్వాత గాజాను ఇజ్రాయెల్ తమకు అప్పగిస్తే తిరిగి పునర్మిస్తామని పేర్కొన్నారు. ఇందు కోసం సైన్యాన్ని వినియోగించాల్సిన పని లేదని చెప్పారు.ట్రంప్ ప్రతిపాదనను ఇప్పటికే పలు దేశాలు ఖండించాయి. అలా చేస్తే తమ ప్రాంతంలోని స్థిరత్వం దెబ్బతింటుందని ఈజిప్టు, జోర్డాన్, సౌదీఅరేబియా, యూఏఈ, ఖతార్, పాలస్తీనా అథారిటీ, అరబ్ లీగ్‌లు సంయుక్తంగా ప్రకటన చేశాయి.

## కేంద్ర ప్రభుత్వం చేతుల్లో దేశ భవిష్యత్తు అంధకారం'- మోదీ స్పీచ్‌పై ఖర్గే ఫైర్





డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:

రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రసంగంపై కాంగ్రెస్ మండిపడింది. చరిత్రలో నివసించే వ్యక్తి వర్తమానం, భవిష్యత్తును ఎలా నిర్మించగలడని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. రాజ్యసభలో ప్రధాని ప్రసంగం అబద్ధాలు, అర్ధ సత్యాలతో నిండి ఉందని ఆరోపించారు.బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేతుల్లో దేశ భవిష్యత్తు అంధకారమని ఎక్స్‌లో ఖర్గే పోస్ట్ చేశారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఆర్థిక అసమానత, మాంద్యం, రూపాయి పతనం, ప్రైవేటు పెట్టుబడులు పడిపోవడం, విఫలమైన 'మేక్ ఇన్ ఇండియా' గురించి ప్రధాని మాట్లాడకుండా కాంగ్రెస్‌పై దూషణలను కొనసాగించారని పేర్కొన్నారు

## పార్టీ గీత దాటొద్దు - ఏదున్న నాతో చెప్పండి - సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్



డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:

ఎమ్మెల్యేలకు ఏమైనా సమస్యలుంటే పార్టీకి చెప్పాలి కానీ బహిరంగంగా మాట్లాడటం మంచిది కాదని, అలా చేయడం వల్ల ప్రజల్లోకి తప్పుడు సంకేతం వెళ్లే ప్రమదముంటుందని, ఎవరూ పార్టీ గీతను దాటొద్దని, ఇలాంటివి ఎవరు చేసినా సహించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి పరోక్షంగా హెచ్చరించినట్లు తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ తప్పనిసరిగా గెలిచే విధంగా ఉండాలని అందుకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేసినట్లు సమాచారం.ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజలకు వివరించి చెప్పడానికి అంతా కృషి చేయాలని సూచించినట్లు తెలిసింది. గురువారం హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో సీఎల్పీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం జరిగింది. ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, పీసీసీ అధ్యక్షుడు మాట్లాడిన తర్వాత చివర్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

## తండేల్' ట్విట్టర్ రివ్యూ - నాగచైతన్య లేటెస్ట్ మూవీ



డైలీ రిపోర్ట్, న్యూస్ డెస్క్:

టాలీవుడ్ స్టార్ హీరో నాగచైతన్య, సాయిపల్లవి కాంబినేషన్‌లో తెరకెక్కిన లేటెస్ట్ మూవీ 'తండేల్'. మత్స్యకారుల బ్యాక్‌డ్రాప్‌లో ఓ ఫీల్ గుడ్ మూవీగా ఇది శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ క్రమంలో ఇప్పటికే ఈ చిత్రాన్ని చూసిన ఆడియెన్స్ సోషల్ మీడియా వేదికగా తమ అభిప్రాయాలను తెలియజేస్తున్నారు. ఇంతకీ ఈ సినిమా ఎలా ఉందంటే?ప్రస్తుతం ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. సాయి పల్లవి , చైతూ జోడీ బాగుందని, ఇది ఓ డీసెంట్ లవ్ స్టోరీ అని అంటున్నారు. దేవీశ్రీ ప్రసాద్ సంగీతం ఈ సినిమాకు హైలైట్‌గా నిలిచిందని ఓ నెటిజన్ పేర్కొన్నారు.